ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.19.01.25 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రాజ్యాంగ నిర్మాతల ఆలోచనల స్ఫూర్తితో నవభారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. భారత అంతరిక్ష రంగం ఈ ఏడాది ప్రారంభంలోనే అనేక చారిత్రాత్మక విజయాలు సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో అన్నారు.
3. సింగపూర్ కు చెందిన క్యాపిటల్ లాండ్ కంపెనీ తెలంగాణలో సుమారు 450 కోట్ల రూపాయలతో అధునాతన ఐటీ పార్కును ఏర్పాటు చేయనుంది.
4. హైదరాబాద్ లోని జాతీయ పోలీస్ అకాడమీలో కొత్త ఇంటిగ్రేటెడ్ ఇండోర్ షూటింగ్ రేంజ్ నిర్మాణానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు.

'MANN KI BAAT'

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈ ఏడాది 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో మన రాజ్యాంగ నిర్మాతల ఆలోచనల నుండి ప్రేరణ పొంది వారు

కూడా గర్వపడే భారతదేశాన్ని నిర్మించుకోవడానికి కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ... పవిత్ర రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ సభలోని మహా నియులకు ప్రధాని అభివాదం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ సభలో బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన ప్రసంగాలను ప్రధాని వారి గళాలను వినిపిస్తూ గుర్తు చేశారు.

బైట్ ... రాజేంద్ర ప్రసాద్

గణతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందు జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యతను కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఎన్నికల సంఘానికి, ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యానికి రాజ్యాంగంలో ముఖ్యమైన స్థానం ఇచ్చారని, దేశ ప్రజలంతా ఎల్లప్పుడు ఓటు హక్కు ఉపయోగించుకుంటు ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టంగా ఉంచాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు.

బైట్

భారత అంతరిక్ష రంగం ఈ ఏడాది ప్రారంభంలోనే అనేక చారిత్రాత్మక విజయాలు సాధించిందని చెబుతూ... బెంగళూరుకు చెందిన అంతరిక్ష సాంకేతిక స్టార్టప్ పిక్సెల్ ప్రయోగించిన మొట్టమొదటి ప్రైవేట్ ఉపగ్రహ కూటమి ఫైర్ ఫ్లై విజయం భారతదేశాన్ని ఆధునిక అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగామిగా నిలబెట్టిందని ప్రధానమంత్రి అన్నారు. అలాగే ఉపగ్రహాల అంతరిక్ష డాకింగ్ మన శాస్త్రవేత్తలు సాధించిన మరో పెద్ద విజయమని అన్నారు.

బైట్

ఐఐటి మద్రాస్ లోని ఎక్స్ టెమ్ సెంటర్ అంతరిక్షంలో తయారీ కోసం కొత్త సాంకేతిక పరిజ్ఞానాల పై చేస్తున్న పరిశోధనలు భారతదేశ గగన్ యాన్ మిషన్ తో పాటు భవిష్యత్తులో ఏర్పాటయ్యే అంతరిక్ష కేంద్రాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని అన్నారు.

బైట్

కొన్ని రోజుల క్రితం స్వామి వివేకానంద జయంతి నాడు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో తాను పాల్గొన్న అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ సమావేశంలో వివిధ రంగాలపై యువతరం ఎన్నో ఆలోచనలను తమతో పంచుకుందని ప్రధానమంత్రి చెప్పారు.

బైట్

స్టార్టప్ ఇండియా ఇటీవలే 9 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, దేశంలో ఏర్పాటైన స్టార్టప్ లలో సగానికి పైగా రెండవ, మూడవ స్థాయి నగరాల నుంచి రావడం విశేషమని ప్రధాని అన్నారు. అలాగే చిన్న పట్టణాల్లోని సగానిపైగా స్టార్టప్ లకు యువతులు నాయకత్వం వహిస్తుండడం పెద్ద మార్పని పేర్కొన్నారు.

బైట్

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాను సమానత్వం, సామరస్యాల అసాధారణ సంగమంగా ప్రధానమంత్రి అభివర్ణించారు. ఈసారి కుంభమేళాలో యువత భాగస్వామ్యం, డిజిటల్ ప్రాధాన్యం పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

బైట్

ఈనెల 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్ గా జరుపుకుంటామని, ఆజాద్ హింద్ రేడియో ను స్థాపించి సుభాష్ చంద్రబోస్ చేసిన

ప్రసంగాలు స్వాతంత్ర్య పోరాటనికి కొత్త బలాన్ని ఇచ్చాయని ప్రధానమంత్రి తెలిపారు. నేటి యువత సుభాష్ చంద్రబోస్ గురించి వీలైనంత ఎక్కువగా చదవాలని, ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందడం కొనసాగించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

NSD

మన్ కీ బాత్ రియాక్షన్స్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలపై పలువురి స్పందన

----------**బైట్స్** ----------

మన్ కీ బాత్ ప్రకటన

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారం చేస్తుంది.

సింగపూర్

సింగపూర్ లోని ప్రముఖ గ్లోబల్ రియల్ ఎస్టేట్ పెట్టుబడుల కంపెనీ క్యాపిటల్ లాండ్ గ్రూప్ హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటుకు ముందుకొచ్చింది. 450 కోట్ల రూపాయల పెట్టుబడితో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఐటీ పార్కు నెలకొల్పుతారు.

MSL

AP అమిత్ షా:

హైదరాబాద్ లోని జాతీయ పోలీసు అకాడమీలో కొత్త Integrated Indoor Shooting Range నిర్మాణానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు వర్చ్యువల్ గా శంకుస్థాపన చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో పలు కార్యక్రమలలో పాల్గొంటున్న అమిత్ షా అక్కడి నుంచి హైదరాబాద్ లోని ఈ కొత్త Shooting Range కి శంకుస్థాపన చేశారు. 27 కోట్ల రూపాయిలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ షూటింగ్ రేంజ్ ను ఏర్పాటు చేస్తారు.

MSL